# 0102

Total No. of Questions - **16**
Total No. of Printed Pages - **5**

**Regd. No.**

## Part - II

# TELUGU, Paper - I

## (Second Language)

### MODEL QUESTION PAPER (FOR IPE 2020-21 ONLY)

***Time :* 3 Hours** **_Max. Marks :_ 100**

**సూచన : 1. ప్రశ్నపత్రం ప్రకారం వరుసక్రమంలో సమాధానాలు రాయాలి.**

**2. ఒక్క మార్కు ప్రశ్నల జవాబులను కేటాయించిన ప్రశ్న క్రింద వరుస క్రమంలో రాయాలి.**

**I.** ఈ కింది పద్యాలలో **ఒకదానికి** పాదభంగం లేకుండా పూరించి, ఆ పద్యానికి భావం రాయండి. (1×6=6)

1. ధనపతితో దరిద్రునకు ......................... దానొడగూడ నేర్చునే
2. ఏమి తపంబు సేసెనొకొ ................ లెంతవారలున్
3. హర్తకుగాదు గోచర ................... మానుటొప్పగున్

**II.** ఈ కింది ప్రశ్నలలో **ఒకదానికి** 20 పంక్తులలో సమాధానం రాయండి. (1×6=6)

1. 'విద్యాలక్ష్యం' పాఠ్యభాగ సారాంశాన్ని వివరించండి?
2. దున్న ఇద్దాసు జీవితం-తాత్త్వికతను సమగ్రంగా వివరించండి.
3. 'నా పేరు ప్రజాకోటి' కవితలో దాశరథి అందించిన సందేశాన్ని తెలియజేయండి?

**III.** ఈ కింది ప్రశ్నలలో **ఒకదానికి** 20 పంక్తులలో సమాధానం రాయండి. (1×6=6)

1. ప్రాచీన సాహిత్యంలోని మానవతావాదాన్ని వివరించండి.
2. 'బతుకమ్మ' పండుగ వెనుక ఉన్న ఆచార సంప్రదాయాలను వివరించండి.
3. రాజాబహద్దుర్ సంఘసేవా తత్పరతను పరిచయం చేయండి.

**IV.** ఈ కింది ప్రశ్నలలో **రెండింటికి** 20 పంక్తులలో సమాధానం రాయండి. (2×4=8)

1. 'గొల్ల రామవ్వ' కథ ఇతివృత్తాన్ని పరిచయం చేయండి.

Turn Over

2. స్నేహలతాదేవి ఎదుర్కొన్న సమస్యల్ని చర్చించండి.

3. స్నేహలతాదేవి ఆత్మవిశ్వాసాన్ని వివరించండి.

4. 'ఇన్సానియత్' కథలోని సందేశాన్ని చర్చించండి.

5. పాతిమా గొప్ప మనసును వివరించండి.

**V.** ఈ కిందివానిలో **రెండింటికి** సందర్భసహిత వ్యాఖ్యలు రాయండి. (2×3=6)

1. అత్యుత్తమ ధనములు శస్త్రాస్త్రములు

2. గోవింద దర్శనోత్సాహియగుచు

3. గర్వము మానుటొప్పగున్

4. సోహమే తన సొమ్మయా

5. కీలువదిలిన బొమ్మవలెను నేలబడిపోతున్నది

**VI.** ఈ కిందివానిలో **రెండింటికి** సంక్షిప్త సమాధానాలు రాయండి. (2×3=6)

1. కుచేలుడి దారిద్ర్యాన్ని వర్ణించండి.

2. సజ్జనుడి మాట తీరును తెలుపండి.

3. 'మనుషులు' ఎందుకు భ్రమల్లో మునుగుతున్నారు?

4. 'గురువుతత్త్వం' వివరించండి.

5. యుద్ధానికి సంబంధించి దాశరథి అభిప్రాయాలను తెలుపండి.

**VII.** ఈ కిందివానిలో **రెండింటికి** సంక్షిప్త సమాధానాలు రాయండి. (2×3=6)

1. అన్నదాన ప్రాముఖ్యతను తెలుపండి?

2. బతుకమ్మను పేర్చే విధానం వర్ణించండి.

3. బతుకమ్మ పాటలోని విశేషాలు ఏమిటి?

4. "బట్ట కాల్చి మీద వేయుట" అంటే ఏమిటి?

5. 'గోలకొండ పత్రిక' అభివృద్ధికి రాజాబహద్దుర్ ఎలా తోడ్పడ్డారు?

**VIII.** ఈ కిందివానిలో **రెండింటికి** సంక్షిప్త సమాధానాలు రాయండి. (2×3=6)

(పాఠ్యాంశ కవులు / రచయితలు)

1. నన్నయభట్టు గురించి తెలుపండి?

2. పోతన గురించి తెలుపండి.

3. ఏనుగు లక్ష్మణకవిని గురించి తెలుపండి.

4. దాశరథి కవితాసంపుటాలను తెలియజేయండి?

5. రావి ప్రేమలత రచనలను తెలుపండి.

**IX.** ఈ కింది వానిలో **ఐదింటికి** ఏకపద/వాక్య సమాధానం రాయండి. (5×1=5)

(పద్యభాగం నుండి)

1. నన్నయ ఎవరి ఆస్థానకవి?
2. ద్రోణుడి మిత్రుడి పేరేమిటి?
3. సంస్కృత భాగవతాన్ని ఎవరు రచించారు?
4. కుచేలుడికి మరోపేరు ఏమిటి?
5. మనిషికి శత్రువు ఎవరు?
6. దివ్యమైన ధనం ఏది?
7. భాస్కర శతకకర్త ఎవరు?
8. తెలంగాణలో గొప్ప అచలగురువు ఎవరు?
9. కనురెప్పపాటులో పోయేది ఏమిటి?
10. కాలాన్ని కవి దేనితో పోల్చాడు?

**X.** ఈ కిందివానిలో **ఐదింటికి** ఏకపద/వాక్య సమాధానం రాయండి. (5×1=5)

(గద్యభాగం నుండి)

1. ఆచార్య రవ్వా శ్రీహరి తల్లిదండ్రులెవరు?
2. సంస్కృత సాహిత్యంలో ఆది కావ్యమేది?
3. ధర్మసింధువు ఏమని ఉద్బోధిస్తుంది?
4. బతుకమ్మ పాటలోని పల్లవులు ఏవి?
5. వేముల పెరుమాళ్ళు రాసిన త్రిశతి పేరేమిటి?
6. జాతీయాలలో ఏ చరిత్ర కళ్ళకు కట్టినట్లుంటుంది?
7. సురవరం ప్రతాపరెడ్డి ఎప్పుడు జన్మించాడు?
8. బొంబాయిలో మహిళా విద్యాపీఠం ఎవరు స్థాపించారు?

Turn Over

9. 'స్త్రీల క్లబ్' భవన నిర్మాణానికి ఎవరు ఆర్థికసహాయం చేసారు?

10. 'సర్ ట్రెంచి' ఎవరు?

**XI.** ఈ కిందివానిలో **ఒకదానికి** సమాధానం రాయండి. (1×5=5)

1. మీ కళాశాల నుండి వెళ్ళిన విహారయాత్ర గురించి తల్లిదండ్రులకు లేఖ వ్రాయండి.
2. మీ క్షేమసమాచారాలు తెలుపుతూ మీ స్నేహితులకు లేఖ వ్రాయండి.
3. నీ యొక్క సైకిల్ దొంగిలింపబడిన విషయం గురించి పోలీసు అధికారి గారికి లేఖ వ్రాయండి.

**XII.** ఈ కింది పదాలలో **నాల్గింటిని** విడదీసి, సంధిపేరు, సూత్రం రాయండి. (4×3=12)

| | | | |
|---|---|---|---|
| 1. శాఖాగ్ర | 2. అఖిలార్థి | 3. నిఖిలోర్వి | 4. మహోగ్ర |
| 5. అత్యుత్తమ | 6. అదెట్లు | 7. భ్రమలన్ని | 8. గతమంత |
| 9. చేతులెత్తి | 10. ముద్దుసేయగ | | |

**XIII.** ఈ కింది పదాలలో **నాల్గింటికి** విగ్రహవాక్యాలు రాసి, సమాసాల పేర్లు రాయండి. (4×2=8)

| | | | |
|---|---|---|---|
| 1. గురువచనం | 2. ధనపతి | 3. భుజబలము | 4. భరతభూమి |
| 5. పుత్రలాభం | 6. కంఠమాల | 7. అస్త్రశస్త్రాలు | 8. అజ్ఞానం |
| 9. ఎర్రజెండ | 10. మహాశక్తి | | |

**XIV.** ఈ కింది అంశాలలో **ఒకదానిని** గురించి వ్యాసం రాయండి. (1×5=5)

1. తెలంగాణా చారిత్రక సాంస్కృతిక వైభవం
2. యువత-జీవన నైపుణ్యాలు
3. యువతపై సామాజిక మాధ్యమాల ప్రభావం

**XV.** ఈ కింది ఆంగ్ల వాక్యాలను తెలుగులోనికి అనువదించండి. (5×1=5)

1. Imagination rules the world.
2. Language is the dress of the thought.
3. Learn as if you live forever.
4. I completed reading the book yesterday.
5. There is no substitute for hard work.

**XVI.** ఈ కింది వ్యాసాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి. (5×1=5)

సాహిత్య ప్రక్రియల్లో నాటకం శక్తివంతమైన ప్రక్రియ. సంస్కృతంలో 'కావ్యేషు నాటకం రమ్యం, నాటకాంతం హి సాహిత్యం' అని నాటక ప్రాశస్త్యాన్ని పండితులు ప్రశంసించారు. కాళిదాసు వంటి మహాకవులు నాటక ప్రక్రియను దృశ్యకావ్యంగా మలచి అద్భుతమైన నాటకాలను రచించారు. ప్రాచీన సాహిత్యంలోని నాటక ప్రక్రియకంటే భిన్నంగా పాశ్చాత్య నాటకాల ప్రభావంతో ఆధునిక తెలుగునాటకం రూపుదిద్దుకుంది. 1860లో కోరాడ రామచంద్రశాస్త్రి రాసిన 'మంజరీ మధుకరీయము' మొదటి తెలుగునాటకం. సంస్కృతనాటకాలు ఐదు నుండి పది అంశాలు నిడివివుండేవి. తెలుగునాటకాలు మాత్రం మూడు, నాలుగు అంశాలుగానే ప్రదర్శితమయ్యేవి. కాలక్రమేణా నాటకం అంక విభజనను వదిలేసి కథానుగుణంగా రంగాలుగా విభజిస్తున్నారు. కాలపరిమితి గంట, రెండు గంటల మధ్య సంక్షిప్తంగా, సన్నివేశ గాఢత, సంభాషణా ప్రాధాన్యతతో నాటకాలు ప్రదర్శితమవుతుంటాయి. నాటికలు, ఏకాంకికలు నాటకశాఖకు చెందిన ఉపప్రక్రియలే.

'ఆంధ్రనాటక పితామహుడి'గా పేరుగాంచిన ధర్మవరం కృష్ణమాచార్యులు రచించిన 'విషాదసారంగధర' నాటకం పాఠ్యాంశంగాను చదువుకోవడం విశేషం. ధర్మవరం తరువాత కోలాచలం శ్రీనివాసరావు చారిత్రక, ఇతిహాస నాటకాలు రచించి 'ఆంధ్రచారిత్రక నాటక పితామహుడు'గా పేరుగాంచాడు. 'ధార్వాడ', పార్సీ నాటకసమాజాల వల్ల కూడా తెలుగు ప్రాంతంలో నాటక ప్రక్రియ ప్రాచుర్యం పొందింది. కందుకూరి వీరేశలింగం 'వ్యవహారధర్మబోధిని' నాటకం 1880 ప్రాంతంలో తన చారిత్రక బాధ్యతను నిర్వర్తిస్తూ నాటక ప్రక్రియకు వ్యాప్తిని అందించింది. తెలుగునాట అనేక నాటక సమాజాలు ఏర్పడి ప్రజలలో నాటక అభిరుచిని, చైతన్యాన్ని కలిగించాయి. గురజాడ అప్పారావు 'కన్యాశుల్కం' మొదటి వ్యవహారిక, సాంఘిక నాటకంగా సంచలనాన్ని సృష్టించింది. 1911లో చందాల కేశవదాసు రాసిన 'కనకతార' తెలంగాణ నుండి వచ్చిన తొలి నాటకంగా భావిస్తున్నారు.

ప్రశ్నలు

1. మొదటి తెలుగు నాటకం ఏది?
2. 'ఆంధ్రనాటక పితామహుడు' ఎవరు?
3. కందుకూరి రాసిన నాటకం పేరు?
4. తొలి తెలుగు వ్యవహారిక భాషా నాటకం ఏది?
5. 'కనకతార' నాటకకర్త ఎవరు?

* * * * *